
సుల్తాన్‌షాహీ జగదాంబ ఆలయంలో..


హోమం చేస్తున్న ప్రముఖ బిల్డర్ కోటిరెడ్డి


నోట్ బుక్స్, పెన్నులు అందజేస్తున్న రాజుల అంజయ్య


మాజీ ఎమ్మెల్యే విశ్వనాథ్ బాబురావును స్వాగతం పలుకుతున్న నాగేందర్ మాలెట్టి


గోడేకబర్‌లో.. ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, లక్ష్మణ్, రాజు


గోల్కొండలో.. శ్రీకాంత్‌చారి తదితరులు


ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న దేవర వంశీ తదితరులు


రంగనాథస్వామి ఆలయంలో.. ఆలయ ఈవో వసంత


దుర్గామాత సేవలో..


దారుసలాం వద్ద.. బీఆర్ఎస్ నాయకురాలు శాంతిదేవి

అమ్మ దర్శనం.. పులకించిన భక్తజనం

చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలో అన్ని ప్రాంతాల్లో దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గురువారం అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకు మార్చలు నిర్వహిస్తున్నారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు, సాయంత్రం నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు అలరిస్తున్నాయి.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీ పట్నం జోన్ల బృందం


దుర్గాదేవిగా మీరాలం మండి అమ్మవారు

ఉప్పుగూడలో..


కన్యక పాదక పూజ


ఉస్మానియా ఆసుపత్రిలోని ఓటీ-2లో పూజలు


ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

మాసబ్‌ట్యాంక్ జేఎన్ఏఎఫ్ఏ యూనివర్సిటీలో..


సంజయ్‌నగర్ మాతా మండపంలో.. ఇన్‌స్పెక్టర్ సునీల్, మహేశ్వర్ కాంతిలాల్


గుడిమల్కాపూర్ దుర్గామాత ఆలయంలో..

శంకర్‌జీ హనుమాన్‌జీ మాతా జాగరణలో కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, నరేష్‌గౌడ్


లాల్‌దర్వాజా అమ్మవారిని దర్శించుకున్న మెట్టు సాయికుమార్

జంగమెట్‌లో బాలభక్త సమాజం ఆధ్వర్యంలో..


కోవెల రంగనాథస్వామి ఆలయంలో..


భాగ్యలక్ష్మికి పూజలు చేస్తున్న వ్యాపారవేత్త విజయ్‌కుమార్ తదితరులు


రహీంపురాలో.. మనోహర్ గైక్వాడ్ పరమేశ్వరి సింగ్


దసరా వేడుకల్లో పెన్షన్ పేమెంట్ ఆఫీసర్ వినోద్‌రావు


మహారాజ్‌గంజ్‌లో అన్నదానం చేస్తున్న రాష్ట్ర బజరంగ్‌సేనా అధ్యక్షుడు ఎన్.శేర్ లక్ష్మణ్‌రావు


దాండియా వేడుకల్లో బహుమతులు అందజేస్తున్న గోవింద్‌రాఠి, డాక్టర్ వంశీతిలక్, హన్మంతరావు


కన్యక పూజల్లో ముత్యాల శేఖర్‌బాబు, సుమలత, లీలావతి


అంబేద్కర్‌నగర్‌లో..


ఎన్‌బీసీలో.. మధిర సత్యనారాయణ, శ్రీకాంత్, మహేందర్

ఘనంగా స్నాతకోత్సవం


వేడుకలను ప్రారంభిస్తున్న జగదీష్‌కుమార్ తదితరులు

సుల్తాన్‌బజార్: తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా యుజీసీ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.జగదీష్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉస్మానియా యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ రాములు వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ విజ్జులత, ప్రత్యేక అధికారి సరస్వతమ్మ, డాక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సందడి


శివబాగ్ టెంపుల్ నిర్వాహకుడు రఘు ఆధ్వర్యంలో..

చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గురువారం బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి సాయంత్రం వాటిని ఒక చోటకు చేర్చి మహిళలు సామూహికంగా వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మలు ఆడుతున్నారు. అనంతరం వాటిని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం


బతుకమ్మ పేరుస్తున్న చిన్నారి


మేకల బండలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

వైష్ణవి శివ ప్రతాప్ అపార్ట్‌మెంట్‌లో..

మహేష్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


గుడిమల్కాపూర్‌లో రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా నాయకురాలు జూలూరి మంజుల ఆధ్వర్యంలో..

పెన్షన్ పేమెంట్ కార్యాలయంలో బతుకమ్మతో జాయింట్ డైరెక్టర్ వసుంధర

బహుమతులు అందజేస్తున్న మంగి కిషోర్ కుమార్ తదితరులు

ఆకట్టుకున్న జానపద నృత్యాలు



గోల్కొండ: ఆగాపూర్‌కు చెందిన విశ్వేశ్వర ఆర్ట్స్ అకాడమీ కళాకారులు తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అకాడమీ వ్యవస్థాపకులు చుక్క గణేష్, పోతరాజు అమృత్‌కుమార్ నేతృత్వంలో నాలుగు కళాబృందాలు తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొని అక్కడి వారిని ఆకట్టుకున్నాయి. గోండు, కొమ్ము, కోయ, లంబాడ, మాతురి నృత్యాలు చేసిన కళాకారులు శభాష్ అనిపించుకున్నారు.

ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తలను ప్రోత్సహించాలి


ఎమ్మెల్యే వివేక్‌కు వినతిపత్రం అందజేస్తున్న మునుస్వామి తదితరులు

సుల్తాన్‌బజార్: నాంపల్లిలో జరుగనున్న ఆల్ ఇండియా ఇండస్ట్రీయల్ ఎగ్జిబిషన్‌లో భాగ్యరెడ్డివర్మ ఫెవిలియన్ పేరుమీద ఎస్సీ, ఎస్టీ స్టాల్స్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ సహకారం అందించాలని చెన్నూరు ఎమ్మెల్యే జి.వెంకట్‌స్వామిని కన్ఫెడరేషన్ ఆఫ్ ఆర్గనైజ్డ్ దళిత్ ఎంటర్‌ప్రెన్యూర్ వ్యవస్థాపక అధ్యక్షుడు సీఆర్ మునిస్వామి కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్‌లో జరుగనున్న ఎగ్జిబిషన్‌లో తమకు తగిన స్టాల్స్‌ను కేటాయించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు కృషి చేయాలని కోరారు. ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిరెడ్డి

సుల్తాన్‌బజార్: బకాయి పడిన డీఏలు, పెండింగ్ బిల్లులు, ఎంపీహెచ్ఏ (ఎఫ్) రిక్రూట్‌మెంట్‌ను వెంటనే చేపట్టాలని తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు సంబంధించి జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, సప్లిమెంటరీ వేతనాలు, సరెండర్ లీవ్‌లు, గత పీఆర్సీ బకాయిలు మార్చి నుంచి ఉద్యోగ విరమణ పొందిన వారికి పెన్షరి బెనిఫిట్స్ తదితర బిల్లులు ట్రెజరీలలో ఆమోదం పొందినప్పటికి సంబంధికులు ఖాతాలో జమకావడం లేదన్నారు. ఈ సమావేశంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

12న జాతీయ రహదారి గోశాల వద్ద రావణ్ దహన్


ధార్మిక ఉత్సవ సమితి జియాగూడ రావణ్ దహన్ ఏర్పాట్లు

జియాగూడ: జియాగూడలోని కామధేను గోశాల వంద ఫీట్ల జాతీయ రహదారిలో ఈనెల 12న ధార్మిక ఉత్సవ సమితి జియాగూడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సమితి చైర్మన్ మహేష్కర్ కాంతి లాల్, అధ్యక్షుడు శివ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణలు తెలిపారు. ఈ మేరకు గురువారం వారు మాట్లాడుతూ..తొమ్మిదేళ్లుగా భారీ ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు.

నేడు కోటలో మాతాకా విశాల్ జాగరణ్


గోల్కొండ: గోల్కొండ కోటలో ఈ నెల 11న మాతాకా విశాల్ జాగరణ్‌తో పాటు బతుకమ్మ, దాండియా వేడుకలను నిర్వహిస్తున్నామని హిందూ సేవా సమాజ్ ప్రధాన కార్యదర్శి శోభాపాండే తెలిపారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు ఆమె తెలిపారు.

పురుషోత్తమ్‌రెడ్డికి నివాళి



నాంపల్లి: రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి ఎన్.పురుషోత్తమ్ రెడ్డి గొప్ప మానవతావాది అని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం కీర్తించారు. గురువారం మాదాపూర్‌లోని హైటెక్స్‌లో జరిగిన సంస్మరణ సభకు హాజరైన గాగరిగారి ప్రీతం స్వర్గీయ ఎన్.పురుషోత్తమ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్.పురుషోత్తమ్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు


మక్కాలో ముజీబ్ హుస్సేని

అబిడ్స్: సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సుభిక్షంగా ఉండాలని మక్కా మదీనాలో టీఎన్జీఓస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం.ముజీబ్ హుస్సేని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాబా ప్రార్థన స్థలంలో తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ప్రజలు సుఖః సంతోషాలతో ఉండాలని ప్రార్థనలు నిర్వహించినట్లు ముజీబ్ హుస్సేని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఉండాలని టీఎన్జీఓస్ అన్ని జిల్లాల సభ్యులు, నాయకులు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థనలు చేపట్టినట్లు వివరించారు.

కోదండారెడ్డికి సన్మానం



అఫ్జల్‌గంజ్: రాష్ట్ర వ్యవసాయ శాఖ చైర్మన్‌గా నియమితులైన కోదండరెడ్డిని టీపీసీసీ కార్యదర్శి మణిలాల్ షా, విజయవర్ధన్ నాయుడులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతుల సంక్షేమం, రైతుల అభివృద్ధి ఇందిరమ్మ రాజ్యంలో కొనసాగుతుందన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత


నీమ్‌సింగ్ ప్రేమీని సన్మానిస్తున్న దృశ్యం

గోల్కొండ: మానవ హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత అని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జాతీయ చైర్మన్ నీమ్‌సింగ్ ప్రేమీ అన్నారు. నగరానికి వచ్చిన ఆయనను ఐహెచ్ఆర్‌వో తెలంగాణ అధ్యక్షుడు మహ్మద్ నజీబ్ ఆర్గనైజేషన్ సభ్యులతో కలిసి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. 15 ఏళ్లుగా ఓ వైపు మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న మహ్మద్ నజీబ్ మరో వైపు నిరుపేదల సేవలో కూడా విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. మహ్మద్ ఇస్మాయిల్, ఇమ్రాన్, ఖాలేద్ తదితరులున్నారు.

శబ్ద కాలుష్యానికి పాల్పడిన వ్యక్తిపై కేసు

గౌలిపురా: ఎలాంటి అనుమతులు లేకుండా శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న ఓ వ్యక్తిపై మొఘల్‌పురా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ పి.నాగదుర్గా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ..కాలాపత్తర్ బిలాల్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఆజం (51) హరిబౌలి ఎక్స్ రోడ్డు ప్రాంతంలో ఆర్‌జీ స్టూడియోను నిర్వహిస్తున్నాడు. కాగా ఆర్‌జీ స్టూడియోలో ఈ నెల 9న 10.30 గంటలకు పెద్ద శబ్దంతో ఎలాంటి అనుమతులు లేకుండా ఆర్కెస్ట్రాను నిర్వహిస్తూ స్థానికులకు ఇబ్బందులకు కలుగజేస్తున్నాడు. దీంతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మొఘల్‌పురా ఏఎస్సై ఎం.నరసింహులు అక్కడికి చేరుకొని శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న ఆర్‌జీ స్టూడియో నిర్వాహకుడు మహ్మద్ ఆజంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విశ్వహిందూ పరిషత్ ప్రముఖ్ మృతి


వినోద్ గౌడ్(ఫైల్)

లంగర్‌హౌస్: విశ్వహిందూ పరిషత్ మాజీ ప్రముఖ్ బీజేపీ సీనియర్ నాయకుడు, సంఘ సేవకులు పార్లకుల వినోద్‌కుమార్ గౌడ్ మృతిచెందారు. లంగర్‌హౌస్ హనుమాన్ ఆలయం వద్ద నివసించే వినోద్‌కుమార్ గౌడ్ గురువారం మధ్యాహ్నం ప్రశాంత్‌నగర్‌లో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని అందరితో సరదగా గడిపారు. అక్కడి నుంచి ఇంటికి వెళ్లగానే గుండెపోటు రావడంతో స్థానికంగా ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతిచెందారు. శుక్రవారం ఆయన అంత్యక్రియలు త్రివేణి సంగం వద్ద నిర్వహించనుండగా పలువురు రాష్ట్ర ప్రముఖులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్, బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, నాగేంద్రప్రకాష్‌రెడ్డి దగ్గరుండి అంతిమయాత్ర కార్యక్రమాలు ఏర్పాట్లు చేస్తున్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

గౌలిపురా: రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మొఘల్‌పురా పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ పి.నాగదుర్గా ప్రసాద్ వివరాల ప్రకారం.. నషేమాన్‌నగర్ హనుమాన్ ఆలయం సమీపంలో షేక్ ఆయాజ్, సయ్యద్ అబ్దుల్ ఖదీర్‌లు స్థానిక ప్రాంతాల ప్రజల నుంచి తక్కువ ధరలకు రేషన్ బియ్యం, గోధుమలను కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. విశ్వసనీయమైన సమాచారం అందుకున్న మొఘల్‌పురా పోలీసులు దాడులు నిర్వహించి ఆయాజ్, సయ్యద్ అబ్దుల్ ఖదీర్‌లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి వద్ద నుంచి 15.9 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 4.2 క్వింటాళ్ల గోధుమలు, మహేంద్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.